విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY తెలంగాణ వాణి R N I No. APTEL/2012/53127

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV THE VOICE OF TELANGANA

ఎడిటర్ జేరిపోతుల సంపత్

9912758107

సంపుటి: 16 | సంచిక : 125 | శుక్రవారం 04. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00





# తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త రికార్డు!

- తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా తీవ్ర దుమారం
- వివాదాస్పద పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం
- సురేఖను మంత్రి వర్గం నుంచి తక్షణమే తొలగించాలని కోరుతూ లేఖ లోక్ భవన్‌కు లేఖ
- ఈ ప్రతిపాదనపై గవర్నర్ అధికారిక నిర్ణయం తీసుకోవడమే తరువాయిగా మిగిలింది.
- ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు

## హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు



- మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆరోపణలు
- "నా వివరణ తీసుకోకుండా బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు.
- ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు.
- ఏ తప్పు చేయకపోయినా.. ఎందుకు చేస్తున్నామో చెప్పకుండా నన్ను బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. మంత్రి పదవి నుంచి నన్ను తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదు.
- ఆ విషయం నాకు వంద శాతం తెలుసు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు.
- ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బెదిరించారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి..

- సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ
- ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలి
- చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**
తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ఈ మేరకు హైకమాండ్ నిర్ణయం తీసుకుంది.క్యాబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి వర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కోరారు. రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. సీఎం లేఖపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న చిన్నారెడ్డి స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని సీఎం రేవంత్ నియమించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా జి.సుధారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పరకాల నియోజకవర్గం గీసుకొండలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె తన వివరణ పంపారు. కుమార్తె వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. వాటితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. మరోవైపు వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. వివరణ ఇవ్వాలని ఆయనకూ డీఏసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది.



## అసెంబ్లీలో మీ ఇష్యూ గురించే మాట్లాడతా..

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల తరపున పోరాటం చేస్తామని మాజీ మంత్రి కేటీఆర్ విద్యార్థులకు భరోసా ఇచ్చారు. కేటీఆర్ నల్గొండ పర్యటనలో ఆయన వద్దకు పాలిటెక్నిక్ విద్యార్థులు వచ్చి జీవో 97 కారణంగా ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయని మీ సమస్యనే ప్రధానంగా తీసుకుంటామని అన్నారు. వాళ్లు పాలిటెక్నిక్ కాలేజీల భూములు ఎత్తుకుపోయేందుకే ఈ నిర్నయం తీసుకున్నారని చెప్పారు.

## అంతు చిక్కని ప్రకృతి విలయం

1127కి చేరిన వరద మృతుల సంఖ్య

4858 మంది కోసం ఇంకా గాలింపు

డీఎన్ఏ టెస్టుల ద్వారా శవాల గుర్తింపు

02



# మళ్లీ వరంగల్‌కే అన్యాయమా?

- అప్పట్లో రాజయ్య.. ఇప్పుడు సురేఖ!
- మంత్రి పదవులు పోయింది నాయకులకైనా రాజకీయంగా దెబ్బ వరంగల్‌కేగా?

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (తెలంగాణ వాణి ప్రతినిధి అఫ్జల్ పఠాన్)**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వరంగల్ పేరు చర్చకు వచ్చింది. ఒకప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య మంత్రివర్గం నుంచి తొలగించబడగా.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కొండా సురేఖ కూడా కేబినెట్ నుంచి బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలం మారింది.. పార్టీ మారింది.. కారణాలు మారాయి. కానీ వరంగల్‌కు చెందిన కీలక నేత మంత్రి పదవి కోల్పోవడం మాత్రం పునరావృతమైంది.

### రాజయ్య నుంచి సురేఖ వరకు..

2015లో రాజయ్యను అప్పటి సీఎం కేసీఆర్ మంత్రివర్గం నుంచి తొలగించారు. ఆరోగ్యశాఖ పనితీరు, స్వైన్‌ఫ్లూ నియంత్రణ, అవినీతి ఆరోపణలు తదితర అంశాలు అప్పట్లో చర్చకు వచ్చాయి.

2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కొండా సురేఖకు మంత్రివర్గంలో చోటు దక్కింది. అయితే పరకాల టికెట్ వ్యవహారం, పార్టీ అంతర్గత విభేదాలు, కుటుంబ సభ్యుల వ్యాఖ్యల నేపథ్యంలో పరిణామాలు ముదిరి.. చివరకు ఆమె మంత్రి పదవిని కోల్పోయారు.

### పరకాల నుంచి హైదరాబాద్ దాకా..

పరకాల నియోజకవర్గంలో టికెట్ అంశం వివాదానికి కేంద్రంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి అవకాశం కల్పిస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కొండా కుటుంబం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలు కూడా రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి.

తదుపరి పరిణామాల్లో పార్టీ క్రమశిక్షణ అంశం తెరపైకి రావడంతో





సురేఖపై చర్యకు దారి తీసింది.

### వ్యక్తికా.. వరంగల్‌కా?

మంత్రి పదవి కోల్పోవడం వ్యక్తిగత రాజకీయ పరిణామమే. పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించినా, క్రమశిక్షణ ఉల్లంఘించినా చర్య తీసుకోవడం రాజకీయ పార్టీల హక్కే. అయితే వరంగల్‌కు చెందిన కీలక నాయకులు రాష్ట్ర మంత్రివర్గంలోకి వచ్చి మధ్యలోనే పదవులు కోల్పోతుండటంపై ప్రాంతీయంగా చర్చ జరగడం సహజమే. ఇది కేవలం వ్యక్తుల సమస్యేనా? లేక వరంగల్ రాజకీయాల్లో కొనసాగుతున్న ఆధిపత్య పోరాటాల ప్రభావమా?

### వరంగల్‌కు కావాల్సింది సానుభూతి కాదు

కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, కొండా సురేఖ, కొండా మురళి వంటి నేతలతో వరంగల్ రాజకీయాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే నాయకుల మధ్య పోటీలు, పార్టీల అంతర్గత సమీకరణాలు ఈ ప్రాంత రాజకీయాలను తరచూ ప్రభావితం చేస్తున్నాయి.

వరంగల్‌కు కావాల్సింది ఒక్కోసారి దక్కే మంత్రి పదవి కాదు.. స్థిరమైన, గౌరవప్రదమైన రాజకీయ ప్రాతినిధ్యం.

రాజయ్య వెళ్లారు.. ఇప్పుడు సురేఖ వెళ్లారు. నాయకులు మారొచ్చు.. ప్రభుత్వాలు మారొచ్చు.. కానీ వరంగల్ మాత్రం మిగిలిపోతుంది.

### అందుకే ప్రశ్న ఒక్కటే..

### "పదవి కోల్పోయింది నాయకుడేనా?

లేక ప్రతి సారి దాని ప్రభావం పడుతోంది వరంగల్ రాజకీయానికేనా?"